విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



చీకటి జీవో ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - కావలి : వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో కాగితాలను తగులబెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కాంగ్రెస్ నాయకుడు చింతాల వెంకట్రావు, సీపీఎం నాయకుడు పెంచలయ్య, టీడీపీ నాయకుడు గుత్తికొండ కిషోర్ బాబు,సిపిఐ యం ఎల్ లక్ష్మి రెడ్డి సిపిఐ యం ఎల్ న్యూడెమొక్రసీ కరవది బాస్కర్, జనసేన నాయకుడు పోబ్బా సాయి విఠల్ మాట్లాడారు. నెల్లూరు జిల్లా కందుకూరు, గుంటూరు లలో ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభల్లో జరిగిన తొక్కిసలాటల సాకుతో, ప్రజా వ్యతిరకత అణచివేసే క్రమంలో, ప్రతిపక్షం పీక నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివాదస్పద జీఓనెం1 ను విడుదల చేసిందన్నారు. బ్రిటీష్ కాలంనాటి 1861 పోలీసు చట్టం ను హోంశాఖ ముఖ్యకార్యదర్శి హారీష్ కుమార్ గుప్తా అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ ఉత్తర్వులు జారీశారన్నారు. రోడ్లపై బహిరంగ సభలు, ర్యాలీలు చేయకూడదని, షరతులతో కూడిన పోలీసు యాక్ట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన సంవత్సరం కానుగా తీసుకొచ్చిందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, ఏపి రైతు సంఘం జిల్లా అద్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె నాగరాజు, సహాయ కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ సుబ్రమణ్యం, టిడిపి నాయకులు కాకి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు

విశాలాంధ్ర - కావలి : కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు రంగనాయకులు తెలిపారు. బుధవారం స్థానిక డి.కె.కమ్యూనిటీ హల లో మునిసిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను ఆప్కాస్ విధానంలోకి తీసుకున్న ఈ ప్రభుత్వం కాంట్రాక్టు, దలారి వ్యవస్థకు కాపు కాస్తున్నదన్నారు. గత ప్రభుత్వం 279 జీవో అని, ఈ ప్రభుత్వం అప్కాస్ అని కార్మికుల రక్తాన్ని తాగుతున్నారన్నారు. క్లాప్ డ్రైవర్లుకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ వేతనంలో రికవరీ చేస్తున్నారు కానీ, క్లాప్ డ్రైవర్ ఖాతాలోకి జమ కావడం లేదన్నారు. వీరికి రూ.18,500 వేతనం ఇవ్వాలని, 62 సంవత్సరాలు నిండిన కార్మికులను నిలిపివేసిన తర్వాత వారికి గ్రాడ్యుటీ, వారి కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. విధులలో, కరోనాకాలంలో చనిపోయిన కార్మికులకు రూ.50 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఈ మున్సిపాలిటీ నందు జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న బొడ్డు మహేష్ కార్మికులపై పెత్తనం చెలాయిస్తూ, కార్మికులు నా మాట వినాలి, లేదంటే ఉద్యోగం నుంచి తీసివేస్తానని బెదిరిస్తూ ఉన్నాడన్నారు. గతంలో వెంకటగిరి మున్సి పాలిటీలో వ్యవ హరించిన సందర్భంలో అప్పటి కమిషనర్ సిడిఎం ఏ ఆఫీనకు ఇతని సరెండర్ చేశారన్నారు. తర్వాత కొంతకాలం ఇతను సిడిఎంఏ ఆఫీస్ చుట్టూ తిరిగి గూడూరు మున్సిపాలిటీలో చేరాడని, అక్కడ కూడా ఇదే పరిస్థితన్నారు. తర్వాత కావలి మున్సి పాలిటీకి చేరుకొని తన ధోరణి మారకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఇతని పై 2019లో అరెస్ట్ వారెంట్, కేసులు కూడా ఉన్నాయన్నారు. ఉన్నతా ధికారులు స్పందించి ఇతను చేయవలసిన పని మాత్రమే అధికారులు చేయించు కోవాలని, అట్లా అదనపు బాధ్యతలు ఇచ్చి కార్మికులను దోచుకునే పరిస్థితి తీసుకొని వస్తే ఖచ్చితంగా ఆందోళన తప్పదని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ప్రభుత్వం నేటికీ పర్మనెంట్ చేయకుండా పోవడం దారుణం అన్నారు. ఈపీఎఫ్ విధానంలో యూఏఎన్ నంబర్స్ డబల్ ఎంట్రీతో కార్మికులు ఇబ్బంది పడుతు న్నారన్నారు. కరోనా కాలం నుండి సుమారు మూడు సంవత్స రాలుగా పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను అప్కాస్ నందు పేర్లు నమోదు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26,000 వేతనం ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమ బాట తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, అధ్యక్షులు ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు మల్లి అంకయ్య. నాయకులు వై.ప్రభావతి, టి.రమాదేవి, బి.రాజేష్. రవికాంత్, పి.వరప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

నిందితులను కాపాడుతున్న ఎమ్మెల్యే

- రౌడీయిజం చేస్తే తాట తీస్తామన్న మాటలు ఏమయ్యాయి?
- తేజ ఘటనలో పోలీసులు న్యాయం చేయకపోతే కావలి స్థంబింపజేస్తాం
- ఎమ్మార్పీఎస్, ఎంయస్పీ నాయకులు హెచ్చరిక

విశాలాంధ్ర - కావలి : దగదర్తి మండలం ఉలవపాళ్ల పెట్రోల్ బంకు వద్ద దళిత యువకుడు తేజా పై దాడి చేసిన వారిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కాపాడుతున్నారని ఎమ్మార్పీఎస్, ఎంయస్పీ జిల్లా నాయకులు పందింటి అంబేద్కర్, గోచిపాతల వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు ఏసు, కిరణ్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం దగదర్తి మండలం ఉలవపాళ్ల పెట్రోల్ బంకు వద్ద పనిచేసే దళిత యువకుడు గోచిపాతల తేజా పై, అదే మండలంకు చెందిన ఎంపీటీసీ మహేష్ నాయుడు, ఆయన అనుచరులు అతి కిరాతకంగా కాళ్లతో, రాడ్లతో దాడిచేసినప్పటికీ పోలీసులు ఇంత వరకు కేసులు నమోదు చేయకపోవటం దారుణం అన్నారు. దాడి చేసిన వారిపై 24 గంటలలో 307, అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే కావలిలో జరిగే పరిణామాలకు పోలీసులు, ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డే కారణం అవుతారని తెలిపారు. రౌడీయిజం చేస్తే తాట తీస్తామన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాటలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. అలానే ఈ రాష్ట్రంలో, ఈ జిల్లాలో, ముఖ్యంగా కావలిలో దళితులపై దాడులు రోజు రోజుకు పెరిగి పోతున్నాయన్నారు. రెండు నెలల క్రితం అధికార పార్టీ నేతల వేదింపులకు ముసునూరుకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ మృతి చెందగా, గత నాలుగు రోజుల క్రితం పైడి హర్ష ఆత్మహత్యాయత్నం చేసి చెన్నై అపోలో హస్పటల్ నందు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. మళ్లీ అది గడవక ముందే అగ్రవర్ణాల బావాజాలంతో అధికార పార్టీకి చెందిన నాయకులు మహేష్ నాయుడు, అతని అనుచరులు దాడి చేసి గాయపరిచితే పోలీసులు ఇంతవరకు చర్యలు లేవన్నారు. తేజ ఘటన యావత్తు రాష్ట్రం అంతా సోషల్ మీడియాలో, టీవీలలో చూసి భయాందోళనకు గురయ్యారన్నారు. సిసి ఫుటేజ్ లు ఉన్నా పోలీసులు కేసు నమోదు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. అసలు పోలీసులు ఆ సిసి ఫుటేజ్ ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేయాల్సింది పోయి, అధికార పార్టీ నాయకులకు దాసోహం అయ్యారన్నారు. దళితులపై జరిగిన దాడులను ఖండించాల్సిన కొందరు దళిత నాయకులు అగ్రవర్ణాలకు బానిసలుగా బ్రతుకుతున్నారన్నారు. కావలిలో జరిగిన సంఘటనలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ కు కూడా తెలిపామన్నారు. తేజ పై దాడిచేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేయకపోతే కావలి కేంద్రంగా ఎమ్మార్పీఎస్, ఎంయస్పీ ఆధ్వర్యంలో మందాకృష్ణ మాదిగ నాయకత్వంలో పెద్ద ఉద్యమం జరుగుతుందని దానికి పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంయస్పీ మహిళ నాయుకురాలు జానకి, నాయకులు శివ, మనోహర్, తిరపతి, నారాయణ, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పేద బిడ్డకు పెద్ద కష్టం!

- లివరు వ్యాధితో బాధపడుతున్న తొమ్మిది నెలల చిన్నారి
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు
దయగలవారు ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నిరుపేద చిన్నారికి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఖరీదైన జబ్బు ఆ చిన్నారికి శాపంగా మారింది. ఆ చిన్నారి తల్లిదండ్రులు నిరుపేదలు. కూలి చేసుకుంటే కానీ రోజు గడవని పరిస్థితి. ఆ చిన్నారికి లివర్ వ్యాధి సోకింది. నిరుపేదలైన తల్లి దండ్రులు తమ చిన్నారిని బతికిం చుకునేందుకు దయార్ధ్ర హృదయులు కోసం ఎదురు చూస్తున్నారు. ఆత్మకూరు మండలం వాసిలికి చెందిన నారా వెంకటేశ్వర్లు, నందినిలకు తొమ్మిది నెలల కుమార్తె ఉంది. వారిది నిరుపేద కుటుంబం. కూలికి పోతే కానీ రోజు గడవని పరిస్థితి. తొమ్మిది నెలల చిన్నారికి కాలేయ వ్యాధి సోకింది. చిన్నారి వైద్యం కోసం తల్లిదండ్రులు తమ శక్తికి మించి ఖర్చు చేశారు. తమ చిన్నారిని చెన్నైలోని గ్లనేగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ ఆస్పత్రిలో చికిత్స కొరకు తీసుకువెళ్లారు. అక్కడ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని వైద్యులు వెల్లడించారు. తమ స్తోమతకు మించిన వైద్యం కావడంతో ఆ తల్లిదండ్రులకు ఏమి చేయాలో పాలు పోలేదు. లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ గాను 17 1/2 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపినట్లు చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. పదిహేడున్నర లక్షలే కాకుండా అదనంగా మందులు, ఇతర ఖర్చులకు మరో ఆరు లక్షల రూపాయలు ఖర్చవుతుంది అని ఆసుపత్రి వైద్యులు తెలిపారని చిన్నారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్యం కోసం డేట్ ఇచ్చారని వారు వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పది లక్షల రూపాయలు మంజూర అయిందని, మిగిలిన నిధుల కోసం ఏమి చేయాలో పాలుపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దయగల హృదయులు ఆదుకొని మా చిన్నారికి ప్రాణభిక్ష పెట్టాలని వేడుకుంటున్నారు. బుధవారం నెల్లూరులోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆ చిన్నారి తల్లిదండ్రులు తమ ఆవేదన వెల్లబోసుకున్నారు. చిన్నారికి ప్రాణభిక్షకు పెట్టాలని వారు వేడుకుంటున్నారు. దయార్ధ్ర హృదయంతో ఆదుకునేవారు 9177674074 ఫోన్ పే నెంబర్ కు గాని, 57 97 10 100 66 72 అకౌంట్ నెంబరు, ఆత్మకూరు కెనెరా బ్యాంక్, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సిఎన్ ఆర్ బి 000 5797 కు జమ చేయాలని వారు ప్రార్థించారు.

ప్రతి పక్షాన్ని విమర్శించడం సరికాదు: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అధికారం ఉన్న కోవూరు ఎమ్మెల్యే, చంద్రబాబు నాయుడు చేపట్టిన కోవూరు రోడ్డు షోవెల వెల పోయింది అనడం పట్ల ఈ వ్యాఖ్యలు సరి అయినది కాదు అని టీడీపీ మండలం అధ్యక్షులు ఇంతా మల్లా రెడ్డి అన్నారు కోవూరు లో బుధవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్లో మాట్లాడుతూ, డిసెంబర్ 30న కోవూరు లో జరిగిన ఇదేం ఖర్మ, మన రాష్ట్ర ముకు రోడ్డు షోలో వేలాది మంది హాజరు కాగా, ఇది ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే టీడీపీ సభ ను దుమ్ము ఎత్తి పోయడం పట్ల విడ్డురంగా ఉందని అన్నారు ఏది ఏమైనా వైసీపీ, విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఇది ఇలా ఉండగా, వైసీపీ లో సంక్షేమ ము తప్ప, కోవూరు లో అభి వృద్ధి జరగ లేదని, రాబోయే ది టీడీపీ ప్రభుత్వం అని, అప్పుడు ఎవరూ ఎం చేసారు? అప్పుడు చర్యలు తప్పదని హెచ్చరించారు. వైసీపీ లో, అభివృద్ధి ని పట్టించుకోకుండా, మద్యం, ఇసుక, బ్రాందీ షాపులు. రోడ్లు అస్తవ్యస్తం, ముసుగులో మాఫియా కు అడ్డా గా దోచుకొంటున్నారని మల్లారెడ్డి అన్నారు. ప్రతి సారి ప్రతి పక్ష నేత చంద్రబాబు ను విమర్శలు చేసి బురద చల్లు తున్నారని అన్నారు . కోవూరు టీడీపీ ఇంచార్జి గా ఉన్న పోలంరెడ్డి దినేష్ రెడ్డి నాయకత్వం లో బాబు రోడ్డు షో విజయవంతం అయిందని సర్వేలు చెపుతున్నాయని, అన్నారు.జగనన్న కాలనీ లో ఇల్లు నిర్మాణం చేపట్టిందుకు ఒక్కొక్క రి వద్ద, 30వేల నుండి 40వేల రూపాయలు వసూలు చేసి కూడా ఇల్లు నిర్మానాలు పూర్తి చేయక పోవడం పట్ల బాధ కరమన్నారు. అదేవిదంగా ఆర్బికె కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి మేలు జరగడం లేదని అన్నారు, ఇలా మరి ఎన్నో అభి వృద్ధి మాత్రం ఎక్కడ కనిపించలేదు అని, అదే టీడీపీ హయాంలో పూర్తి స్థాయి సప్సిడీలు ను ఇచ్చిన దాఖలాలు ఉన్నాయన్నారు. వైసీపీ పాలనలో దళితలపై దాడులు జరిగినా, పోలీస్ నిమ్మకు నీరు ఎత్తి నట్లు ఉందని ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు ముసలి సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమం లో నాటకరాణి వెంకట్, సూరి శెట్టి శీను, బెల్లం కొండ విజయ్, యాకసిరి వెంకటరమణ మ్మ, వై. హరి, శ్యాం సుందర్ రెడ్డి, ప్రసాద్ బాల రవి రవీంద్ర రెడ్డి, ఫైరోజ్ పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-విడవలూరు: మండల కేంద్రమైన విడవలూరులో ఎంపీడీవో కార్యాలయం నందు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేతుల మీదుగా, పెన్షన్ ల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ పెన్షన్లు రావాలంటే రెండు మూడు సంవత్సరాలు ఎమ్మార్వో ఆఫీస్ ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, మన ప్రభుత్వంలో పెన్షన్ దారులకు నేరుగా ఇంటి వద్దకే చేరు స్తున్నామని, పార్టీలకు అతీతంగా చేరవేస్తు న్నామని, జగనన్న ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన ఫంక్షన్లను ఎమ్మెల్యే ప్రసన్న చేతుల మీదగా పెన్షన్లను అందించారు అనంతరంప్రజలందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి రావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చంద్రశేఖర్, సిఐ కోటేశ్వర రావు, ఎస్సై ఆనంద్ భాస్కర్ బాబు, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నవీన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ లో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజా వైద్యుడు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక హాస్పిటల్ నందు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ మా చిన్న కుమారుడు సాయివర్షన్ జన్మదినం సందర్భంగా కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెల్లూరు వారి సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 123 ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందిన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాలు సూపర్ స్పెషాలిటీ వైద్యం కొరకు వ్యయ ప్రయాసాలతో ఇతర దూర ప్రాంతాలకు వెళ్లలేక అనేక ఇబ్బందులు పడుతున్నందున,ఆర్థికంగా భారమైనప్పటికీ సేవా భావంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఏ.వి.రెడ్డి, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సాహెబ్ పీర్, న్యూరో సర్జన్ డాక్టర్ ఉదయ్ కిరణ్, నెప్రాలజిస్ట్ డాక్టర్ మస్తాన్ వలి, గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ వంశి కృష్ణ, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ శశి భరత్ రెడ్డి, జనరల్, దయాబెటాలజిస్ట్ డాక్టర్ శ్రీహర్ష, చర్మవ్యాధులు, కాస్మాటిక్ వైద్యులు డాక్టర్ మంజీర, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్ బాబు పాల్గొంటారని తెలిపారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామని, ఉచితంగా పరీక్షలు, మందులు కూడా ఇస్తామని, వైద్య సేవలు అవసరమైన వారు ఈ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులుగా కోటం రెడ్డి గిరిధర్ రెడ్డికి మరో కీలకమైన పదవి లభించ దంతో నెల్లూరు రూరల్ వైసీపీ కార్యా లయంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైసిపి సీనియర్ నేత మిద్దె మురళీకృష్ణ యాదవ్, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ అలహరి విజయ్ కుమార్ ,33వ డివిజన్ వైసిపి ఇన్చార్జి కరణం హజరత్ నాయుడు తదితరులు శాలువా వేసి అభినందనలు తెలిపారు.

మొబైల్ ఏటీఎం ను ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర - నెల్లూరు: అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మొబైల్ ఎటీఎంను బుధవారం ఎంపీపీ దర్శకుంట శశిరేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్కపల్లి గ్రామస్తులు ఏటీఎం లో లేక చాలా ఇబ్బంది పడ్డారని ఇక ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల వద్దకే మొబైల్ ఎటిఎం వచ్చేసిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సర్పంచి పాటి రంజిత్ కిష్టయ్య, పంచాయతీ సెక్రెటరీ మురళీకృష్ణ, వైసిపి సీనియర్ నాయకులు పేద రమేష్ బాబు, కొండూరు శ్రీను , దర్శకుంట వెంకయ్య తంబి, వాసు, సచివాలయం కన్వీనర్లు తండ్రి శీను, కోళ్ల శ్రీను పాల్గొన్నారు.

కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి అభినందన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులుగా కోటం రెడ్డి గిరిధర్ రెడ్డిని నియమించడంతో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో పాటు నెల్లూరు నగర నియోజకవర్గానికి చెందిన పలువురు వైసిపి నేతలు దార్ల వెంకటేశ్వర్లు, గోగుల నాగరాజు, మున్వర్ పాటు పలువురు నేతలు అభినందనలు తెలిపారు.

నేడు మనుబోలుకు వ్యవసాయ మంత్రి కాకాణి రాక

విశాలాంధ్ర -మనుబోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం ఉదయము గం.11లకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్ర మానికి మనుబోలు డిపిఆర్ కళ్యాణ మండపానికి రానున్న ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను స్వయంగా మంత్రి చేతు లుగా పంపిణీ చేస్తారని తెలిపారు. వైసీపీ నాయకులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు: ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని బుధవారం కొండాపురం మండల కేంద్రంలోని నాన్నవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్పటి వరకు విద్యకు దూరమైన అంధ విద్యార్థులు చదువు నేర్చుకునేందుకు ప్రత్యేక లిపిని కనిపెట్టి ప్రపంచంలోని అంధులందరి జీవితాలలో వెలుగు నిన్పిన ఏకైక వ్యక్తి బ్రెయిలీ అని జడ్పీ ఉన్నతపాఠశాల కాంప్లెక్స్ వైస్‌చైర్మన్ వెంకటయ్యఅన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ విజయకుమార్, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

వెలుగుచూసిన అంగన్‌వాడీల అక్రమాలు

- శాసన సభ్యుల తనిఖీ తో బయట పడ్డ లోపాలు
- సూపరు వైజర్ల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తం
- అధికారులను లెక్కచేయని అంగన్‌వాడీ కార్యకర్తలు
- మెమోలతో సరి పెట్టుకుంటున్న అధికారులు

విశాలాంధ్ర - ఉలవపాడు : గడపగడప కార్యక్రమంలో భాగంగా చాగోళ్లలో ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చాగల్లులోని ఇందిరానగర్ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకి అందించాల్సిన పౌష్టికాహారం తదితర విషయాలు సక్రమంగా లేకపోవడంతో సూపర్వైజర్లను ఆరా తీశారు. అయితే ఇప్పుడు కందుకూరు శాసనసభ్యులు అంగన్వాడి సెంటర్ కు రావడంతో బయటపడ్డ విషయాలు గతంలో పలుమార్లు పలు పత్రికలలో వచ్చినప్పటికీ అధికారులు తెలియచేసినప్పటికీ సూపర్వైజర్లు మీనమేషాలు లెక్కించడంతో అంగన్వాడీ కార్యకర్తల్లో నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్లు కనిపించింది. పర్యవసానం గా కొందరు కార్యకర్తలు సూపర్వైజర్లను సైతం లెక్కచేయకుండా మాట్లాడటం విధులు సక్రమంగా నిర్వహించకపోవడం అదేమని అడిగితే ఎదురుదాడి దిగుతున్నారంటూ స్వయంగా అధికారులు చెప్పుకొనటం గమనార్హం. చాగల్లు జరిగిన తనిఖీ మండలంలోని 77 అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తే 80శాతం కి పైగా కేంద్రాల లో అక్రమాల వెలుగు చూశాయి. మండలంలోని మూడు సెక్టారైన వీరేపల్లి, కరేడు, ఉలవపాడు సెక్టార్లు అంగన్వాడీల నిర్వహణ మరింత దారుణంగా తయారైంది. ఎప్పుడు లేని విధంగా నూతన సిడిపిఓ రాకతో మరింత అధ్వానంగా తయారైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కరేడుకు చెందిన సెక్టార్లు కొంతమంది కార్యకర్తలు పాఠశాలలు నిర్వహించకపోగా అధికారులు ఎవరైనా తమ జోలికొస్తే మాకు పెద్ద పెద్ద వాళ్ళు అండదండలు ఉన్నాయంటూ బహిరంగంగా చెప్పడంతో అధికారులు కూడా చూసి చూడనట్టు పోతున్నారు. బుధవారం శాసనసభ్యులు చేసిన పని జిల్లా స్థాయి అధికారుల నుంచి అందరూ ప్రతి రోజు ఏదో ఒక అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించినట్లయితే కొంతమేరకు అంగన్వాడి వ్యవస్థ బాగుపడుతుందని బాలింతలకు, గర్భిణులకు అందాల్సిన పౌష్టికాహారం నల్లబజారుకు పోకుండా లబ్ధిదారులకు చేకూరుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు నూతనంగా వచ్చిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన ఎంపీపీ

- మూడు గంటలకే వెళ్లిపోయిన వైద్యాధికారులు
- ఎంపీపీ ఫోన్ చేసినా వైద్యాధికారి నిర్లక్ష్యంగా సమాధానం

విశాలాంధ్ర-అనుమ సముద్రం పేట: ప్రజలకు అందుబాటులో ఉండి సకాలం లో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం చెబుతున్న కొందరు వైద్యాధి,కారులు విధులు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి తెలిపారు. బుధవారం ఏఎస్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ సాయంత్రం మూడు గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విధుల్లో ఉండాల్సిన ఇద్దరు డాక్టర్లు లేరు. మూడు గంటల లోపే ఇద్దరు డాక్టర్లు ఇ క్లకు వెళ్లిపోయారని తెలుసుకున్న ఎంపీపీ డాక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఆలస్యంగా ఫోన్ లిఫ్ట్ చేసిన వైద్యాధికారి సక్రమంగా సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఎంపీపీ ఆరోపించారు. వైద్యశాలకు వచ్చిన రోగులు కు వైద్య సేవలు అందించే వారు ఎవరని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేస్తుంటే కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా డిఎంహెచ్వో కు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశానని ఆమె తెలిపారు. అదే విధంగా వైద్యా ధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి సైతం తీసు కెళ్లామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సేవ చేయాలన్న దృష్టితో పనిచేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదని బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆమె కోరారు. ఈ విషయాన్ని వైద్యాధికారిని విలేకరులు సంప్రదించగా అత్యవసర పని ఉండి తాను వెళ్లానని ఆమె తెలిపారు. అదేవిధంగా వైద్యాధికారి ద్విచక్ర వాహనంలో వెళుతూ కింద పడడంతో గాయాల య్యాయని అందువల్ల వెళ్లాడని తెలిపారు . ఇకపై ఇలా జరగకుండా చూసుకుంటామని తెలిపారు .ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హుడైన ప్రతిపేదవాడికీ న్యాయం చేసేందుకే పెన్షన్లలో సవరణలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: ప్రస్తుతం పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల్లో సాంకే తిక కారణాలు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన కొంతమంది పెన్షన్లు కోల్పోయే పరిస్థితి వచ్చిందని వాటన్నింటిని సరిచేసి నిజమైన పేదవాడికి తప్పకుండా న్యాయం చేస్తామని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం బోగోలులోఅన్నారు. బోగోలు గ్రామ పంచాయతీ ఆవరణలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలో గతంలో వస్తున్న 5971 పెన్షన్లతో పాటుకొత్తగా మరో 193 మందితో కలిపి 6164 మందికి 1,71,36,750 వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కావలిలో తెలుగుదేశం నాయకులు మాట్లాడిన మాటలు వారి విజ్ఞతకేవదిలివేస్తున్నామని ప్రతిపక్షాలవిమర్శలు పట్టించుకోబోమని పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ముందుకు పోతున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిప్రవేశపెట్టిన పథకాలు ఇప్పుడు సఫలీకృతమవుతున్నాయని అప్పుడుహేళనచేసిన నాయకులు ఇప్పుడు ఆస్వాదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసికీర్తన ఎంపీపీ సుజాత సర్పంచ్ అనిత, ఎంపీటీసీ, అన్నిగ్రామ పంచాయతీల సర్పంచులు , ఎంపీడీవో గోవిందరావు, తహశీల్దారు లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేకత ను అణచివేసేందుకు వైసీపీ ప్రభుత్వం జీవో 1 విడుదల: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. ఇష్టారీతిన పోలీసు ఆంక్షల పర్వం సాగుతోంది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ది చేకూర్చే చీకటి జీవో లు జారీ అవు తున్నాయని టీడీపీ నాయకులు బీద రవిచంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతా యుత శాసన సభ్యులు గా తన సొంత నియోజకవర్గం కుప్పంలో తిరిగే స్వేచ్ఛ కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. అనుమతి పేరుతో చంద్రబాబు గారిని పోలీసులు అడ్డుకోవడం, ప్రశ్నించిన టిడిపి శ్రేణులపై లాఠీ ఛార్జ్ కు పాల్పడటం వైసీపీ దుర్మార్గ పాలన కు పరాకాష్ట.రోడ్ షో కు పెద్ద ఎత్తున తరలి వస్తున్న టిడిపి శ్రేణులను బారీకేడ్లు, అక్రమ అరెస్టు లతో, లాఠీ ఛార్జ్ లతో పోలీసులు అడ్డుకోవడం సరికాదు. పోలీసులు తమ పంథా మార్చు కోవా లన్నారు. గత టిడిపి ప్రభుత్వం నిరసనలు, సభ లను, ర్యాలీలను, పాద యాత్రలను అడ్డుకునే ప్రయత్నాలు ఏనాడు చేయ లేదని, చేసి ఉంటే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయగలిగే వారు కాదన్నారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా, ప్రజా సమస్యలపై నిరసన వ్యక్త పరిచే స్వేచ్ఛను హరించే ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ వన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

సచివాలయ కార్యదర్శులు క్రమశిక్షణతో మెలగాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నగర పాలక సంస్థ పరిధి లోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహ రిస్తూ క్రమ శిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 28/3 న్యూ మిలిటరీ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరిం త వేగవంతం చేయాలని సూచించారు. సచి వాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభిం చాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పని సరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

ఎంపీపీని సన్మానించిన ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డిని ఉపాధి హామీ ఏపీవో నవీన్ కుమార్ వారి సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. కొత్త సంవత్సరం వారోత్సవాల సందర్భంగా బుధవారం కార్యాలయానికి వచ్చిన ఎంపీపీని ఏపీవో నవీన్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెం ట్లు కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. ప్రజలకు ఉప యోగపడేలా ఉపాధి హామీ పనులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

సభలు నిషేధం పై జీవో విడుదల గొప్ప నిర్ణయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కోవూరు: రాష్ట్రంలో సభలు నిర్వహించేం దుకు ప్రజలు ప్రాణాలకు ము ప్పు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవో నెంబరు 1ని విడుదల చెయ్యడం పట్ల, హర్షనీయమని మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. కోవూరు లోని బుధవారం గడప గడప కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ, నారా చంద్రబాబు ఎక్కడ సభలు పెట్టినా అక్కడ అపశ్రుతి జరిగి అమాయక ప్రజలు, తొక్కిస లాటలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని అన్నారు, గోదావరి పుష్కర ములో 29మంది, కందు కూరు, లో,8మంది, గుంటూరు లో 4గురు ఇలా మృత్యువాతకు గురి అవుతుంటే. ఇలాంటి సభలు ఎవరు జరిపిన, ప్రజలు ప్రాణాలు కాపాడే కోణములో ముందస్తు చర్య గా కొత్త జీవోను సీఎం ప్రవేశ పెట్టడం జరిగిందే తప్ప, మరో ఉదేశ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో డీఎబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ రెడ్డి. ఎఎంసి చైర్మెన్, పచ్చి పాల రాధా కృష్ణ రెడ్డి, రాష్ట్ర బొందెల సంగం చైర్మెన్ కిషోర్ సింగ్, డిఎల్డిఎ డైరెక్టర్ కాటం రెడ్డి దినేష్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్ రెడ్డి, జడ్పిటీసీ, శ్రీలత, ఎంపీపీ, పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి. తహసీల్దార్ పద్మజ, గైనకాలిజి డాక్టర్, విజేత. వైసీపీ నాయకులు, కేతం మల్లికార్జున, అత్తి రాల అనూప్ రెడ్డి, జలజీవ్ చైర్మెన్ భాస్కర్, నల్లపరెడ్డి రాజేందర్ రెడ్డి, రాహిన్ రెడ్డి, రజిత్ కుమార్ రెడ్డి సచివాలయం సిబ్బంది, కో ఆప్షన్ సభ్యులు జుబేర్, మోషా, కార్యకర్తలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి గా నాగరాజు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి గా కొప్పార్తి నాగరాజు, సహాయ కార్యదర్శిగా పోతిపోగు సుభాష్ చంద్రబోస్ నియమితులయ్యారు. బుధవారం కావలి సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య వీరిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజెపల్లి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో వాటర్ బాటిళ్ల పంపిణీ

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం భవిత కేంద్రంలో బుధవారం లూయీ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా సహారా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో డి.వి. నరసింహా రావు మాట్లాడుతూ అంధులు ఆత్మ విశ్వాసంతో ఎదగాలని, కృషి పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏది లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్లేట్స్, వాటర్ బాటిల్స్, స్వీట్స్ పంపిణీ చేసిన సహారా ఎడ్యుకేషనల్ సొసైటీ ఎసదాని బాషాను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంఇవో ఎం.దిలీప్ కుమార్, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.శకుంతల, సహిత విద్య ఉపాధ్యాయులు సిహెచ్ శేషమ్మ, బి.శ్రీనివాసు లు రెడ్డి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ జిఈఎఫ్ చైర్మనుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర -అనుమసముద్రంపేట: ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ చైర్మన్‌గా రెండవ సారి ఎంపికైన వెంకట్రామిరెడ్డికి నెల్లూ రు జిల్లా గ్రామ వార్డు సచివాలయ సంఘం నాయ కులు ఖాదరవల్లి రఘు ప్రత్యేక అభి నందనలు తెలిపారు. తాడేపల్లి లోని ఏపిజి ఈ ఎఫ్ కార్యాలయంలో రెండో సారి చైర్మన్ గా వెంకటరామిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాకర్ల వెంకటరామిరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులతో సమావేశం నిర్వ హించారు. గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయీస్ అందరూ కలిసి ప్రభుత్వానికి మంచి పేరు తిసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రం దాటిన సేవ

- చెన్నై వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన సచివాలయ ఉద్యోగి
- ఉద్యోగిని అభినందించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-అనుమ సముద్రంపేట: క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కొందరు వారి సేవా నిరతి ని చాటుకుంటున్నారు. ప్రభుత్వం ఆశయాన్ని నెరవేరుస్తున్నారని అనడంలో అతిశయోక్తి లేదు. మండలం లోని చౌట భీమవరం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మాదాల శివరామ నాయుడు చెన్నై నందు రాజీవ్ గాంధీ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నల్లి పోగు నరసింహులు కు పింఛన్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. కొంతమంది గ్రామంలో ఉండే పెన్షన్ దారులను ఇంటికి పిలిపించుకుని పెన్షన్లు పంపిణీ చేస్తున్న సందర్భాలు ఉన్న ప్రస్తుత తరుణంలో పక్క రాష్ట్రంలో అనారోగ్యంతో వైద్యశాలలో చేరి ఉన్న వ్యక్తికి అంత దూరం వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడంపై వెల్ఫేర్ అసిస్టెంట్ శివరామనాయుడును ప్రత్యేకంగా అభినందించారు.

హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఏఐసీసీ ఆదేశాల మేరకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం తల పెట్టి విజయవాడ కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్లో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 వ తేదీ నుంచి మార్చి నెల 26 వ తేదీ వరకు రెండు నెలలు రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నీ జిల్లాలోని నియోజకవర్గ, మండల , గ్రామ స్థాయిలో అందరూ చేయి చేయి కలుపుకుని ప్రజలందరూ కాంగ్రెస్‌ని బ్లాక్ స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు బలోపేతం చేసేంత వరకు అధినాయకత్వం ఆదేశాలు, సూచనలు, సలహాలతో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధంగా ఖచ్చితంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ. రామచంద్రరావు, కొప్పులరాజు ,కేంద్ర మాజీ మంత్రులు, రాష్ట్ర ఇన్చార్జీలు పాల్గొన్నారు.

కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

బ్రిడ్జి నిర్మాణానికి పోరాడుదాం: మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కోవూరు: దశాబ్దాల కలను నెరవేర్చు కోవలసినన బాధ్యత గుమ్మల దిబ్బ పాటూరు ప్రజలపై ఉన్నదని మాజీ ఎమ్మెల్సీ బూదాటరాధయ్య పిలుపునిచ్చారు . వర్షాకాలం మొదలైతే కోవూరు చెరువుకలజు ప్రయాణం ఆటంకంగా మారుతోందని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక గ్రాండ్ ఇచ్చి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. కోవూరు పట్టణానికి అతి తక్కువ సమయంలో చేరుకునే ప్రధాన రహదారి అంతే కాకుండా ముంబై రోడ్డులో నుంచి నేషనల్ హైవే లింక్ రోడ్డు గా ఉందని ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తే రైతులు, చేనేత వస్త్ర వ్యాపారులు, రోజువారీ కూలీలు, చిరువ్యాపారులు రోజు వందలాది వాహనాల్లో ప్రయాణం చేస్తుంటారన్నారు. ప్రయాణానికి ఆటంకం కలిగించే కలుజు పై బ్రిడ్జి రాకపోకలకు ఎంత అవసరమని అన్నారు. ప్రయాణం లేకుండా ఏ ఒక్క కుటుంబం ఇంట్లోనే ఉండలేరని నిరంతరం తమ అవసరాలు తీర్చుకోవడానికి నెల్లూరు కోవూరు ప్రతి ఒక కుటుంబం ప్రయాణం చేస్తారని ప్రయాణానికి ఆటంకం కలిగిస్తున్న ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన కలుజుపై బ్రిడ్జి నిర్మాణాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు గుర్తించి నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం గుర్తించే వరకు పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకమ్మ, రాజు గండవరపు శేషయ్య, సోమాగోపాల్, గాదిరాజు సుదయ్య, బాబు ,గండవరం శ్రీనివాసులు ,తన్నీరు శివ సురేంద్ర ,సురేష్, కాలేషా, అఫ్రోజ్ చాంద్ బాషా విజయ్ కుమార్, జానకిరామ్ బుజ్జియ్య ,పెద్దబ్బయ్య ఖాదర్బాషా ,సురేంద్ర వెంకటేష్ పాల్గొన్నారు.

కర్మక్రియలకు హాజరైన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నెల్లూరు: ఆత్మకూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి సోదరుడు, తుమ్మల శంకర రెడ్డి ఉత్తర క్రియలు సందర్భంగా ఆత్మకూరు లోని వారి నివాసంలో శంకర రెడ్డి చిత్రపటానికి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి నివాళులు అర్పించి చంద్రారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు దారా విజయ బాబు,మెట్టు విజయ కృష్ణా రెడ్డి,సోము వెంకటేశ్వర రెడ్డి,ఇందుపూరు మురళీకృష్ణ రెడ్డి, ఇంటూరు విజయ్ ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంతృప్తి స్థాయిలో పింఛను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 2750 రూపాయల పింఛన్లు ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలుత కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. గతంలో పింఛన్లు పొందాలంటే జన్మభూమి కమిటీలు సిఫారసు చేయాల్సి ఉండేదని అంతేకాకుండా సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఇచ్చేవారని ఎవరైనా పింఛను దారులు చనిపోయిన వారి స్థానంలోనే కొత్తగా పింఛన్లు ఇచ్చేవారని చెప్పారు. అదే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి వాలంటీర్ల ద్వారా సంవత్సరానికి రెండుసార్లు ఎవరు ప్రమేయం లేకుండానే అర్హత ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రస్తుతం పొందుతున్న 2,500 కు మరో 250 రూపాయలు పెంచి మొత్తం 2750 రూపాయలను జనవరి 1వ తేదీ నుండి అందిస్తామన్నారు. జిల్లాలో కొత్తగా 12,332 మందికి పింఛన్లు మంజూరు చేశారన్నారు. గతంలో పొందుతున్న పింఛన్లు 3,03,472 కాగా నేడు 3,15,804 మందికి పింఛన్ల కోసం 87.70 కోట్ల రూపాయలను ప్రతినెల ఖర్చు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కేవలం 39 లక్షల మంది లబ్ధిదారు లకు 400 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. నేడు తమ ప్రభుత్వం 64 లక్షల మందికి పైగా లబ్ధిదా రులకు 1,765 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి సంవ త్సరం పింఛన్ల కోసం గత ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయ గా తమ ప్రభుత్వం 21,230 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని ఆ ప్రకారం గత మూడు సంవత్సరాలుగా 60 వేల కోట్ల రూపాయల పింఛన్లను పంపిణీ చేసిందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2,750 పింఛను ఇస్తున్నామని రాబోయే రోజుల్లో ఆ మొత్తం మూడు వేల రూపాయలకు పెంచుతా మన్నారు. ప్రభుత్వ ఉద్యోగం గానీ, కారు గాని కలిగి ఉన్నా, విద్యుత్తు వినియోగం 300 యూనిట్లకు మించి ఉన్నా పింఛనుకు అనర్హులని స్పష్టం చేశారు. పింఛన్లు తొలగించారని ధర్నాలు చేస్తున్నా రని ప్రజల్లో రకరకాల అపోహలు కలిగించి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారన్నారు. ఇది సరైనది కాదని హితవు పలికారు. జిల్లాలో 11,987 మంది పింఛను దారులకు నోటీసులు జారీ చేశారని అందులో దాదాపు 8వేల మందికి అర్హత ఉండటంతో పింఛన్లు మంజూరు కొనసాగించామన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - మర్రిపాడు: మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎమ్. పెంచలయ్య తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు. వైద్యాధికారులు కల్పన, గోపినాథ్‌ని మండలంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మండ లంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం పరిశీలిం చారు. జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డా. సి.దివ్య మాట్లాడుతూ వాటర్ లో ఫ్లోరిన్ శాతం అంచనా వేసేందుకు గ్రామల నుండి వాటర్ శ్యాంపిల్స్ పంపాలని ఆదేశించారు. తరువాత మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులు నూతన సంవత్సరంను పురస్క రించు కొని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి జావిద్,ఆరోగ్య పర్యవేక్షులు తిరుపతమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

అధిక శబ్దాలు వచ్చేలా సైలెన్సర్

భరతం పడుతున్న నెల్లూరు ట్రాఫిక్ పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అధిక శబ్దాలు వచ్చేలా సైలెన్సర్ బిగించి వాహనాలు నడుపుతున్న కొందరు పోకిరీల భరతం పడుతున్నారు. నెల్లూరు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక శబ్దాలు చేసే బైక్‌లకు అమర్చిన 173 సైలెన్సర్‌లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో అధిక ధ్వనులు చేసే సైలెన్సర్ కలిగిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అలాంటి వాహనాలు నడుపుతున్న వ్యక్తుల మీద , అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లు అమ్ముతున్న షాపుల మీద, సైలెన్సర్లు బిగించే మెకానిక్‌ల మీద కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని నెల్లూరు నగర ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. దీనిలో భాగంగా నెల్లూరు నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద నెల్లూరు నగరవ వ్యాప్తంగా బుధవారం రైడ్లు నిర్వహించి అధిక సైలెన్సర్లు కలిగిన వాహనాల నుంచి తీసిన 173 సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి శ్రీనివాసరావు, డిఎస్పి అబ్దుల్ సుభానీ, సీఐ నాగేశ్వరమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్కును ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు 54వ డివిజన్ వెంకటేశ్వరపురం మసీదు వద్ద దాదాపు రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన పార్కును నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర నియోజక వర్గంలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ ముందుకెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు షేక్ సఫియా బేగం, దేవరకొండ సుజాత, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల పంపిణీ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సామాజిక పింఛన్ల పంపిణీ వారోత్సవాలలో భాగంగా రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, బిట్ 1 సచివాలయ కన్వీనర్, 7 వ వార్డు సభ్యురాలు సయ్యద్‌అరీఫా, వార్డు సభ్యులు, ప్రజాప్రతి నిధులు, నూతన పింఛను లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

వీధిలైట్లకు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని పాలెం పంచాయతీలోని ప్రధాన గ్రామం తో పాటు బీసీ, ఎస్ సీ కాలనీలలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురి కావ టం తో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడు తుండడంతో స్పందించిన సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల వివరా లు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందు తున్నారు. వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ని ప్రజలు అభినం దించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి తో పాటు కార్యదర్శి వెంకటేశ్వ ర్లు అనుమోలు సుబ్బారావు విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

యువగళం" పోస్టర్ విడుదల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరుతూ "యువ గళం" పోస్టర్ విడుదల చేసి, జీవో నెం.1 రద్దు చేయాలంటూ నగర టీడీపి అధ్యక్షులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు అండగా నిలబడాలన్న ఉద్దేశంతో యువత హక్కులు సమస్యలపై పోరాటం చేసేందుకు టీడీపీ యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జనవరి 27 నుంచి పాదయాత్రను ప్రారంభిస్తున్నారన్నారు. నెల్లూరు టీడీపి నగర అధ్యక్షు లు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నెల్లూరు నియోజకవర్గం నర్తకి సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి "యువగళం" పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం వెంటనే జీవో నెం.01 ఉపసంహరించుకోవాలని, రద్దు చేయాలని లేకుంటే ప్రజలతో కలిసి తీవ్రంగా ప్రతి ఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

ఏపి ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాపూరు: ఏపీ ఎన్జీవో అసోసియే షన్ రాపూరు తాలూకా అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల అభివృద్ధి అధికారి ఆమోస్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమోసు బాబు ఎన్జీవో సభ్యు లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రసిడెంట్ విజయ్ శేఖర్, సెక్రటరీ చంద్రశేఖర్, వైస్ ప్రసిడెంట్ రాజేంద్ర, కాంతమ్మ, బాలకృష్ణరెడ్డి, ట్రెజరర్ భాస్కరలక్ష్మి , మహిళ కార్యదర్శి ఉదయిని మునిస్వామి, సంయుక్త కార్యదర్శులు లక్ష్మణ, చంద్ర మోహన్, శివప్రసాద్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: వైఎస్ఆర్ పెన్షన్ కానుక నూతన పింఛన్ల పంపిణీ బుధవారం వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామ నారయణ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నూతన పింఛన్ల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి పెంచలకోన క్షేత్రం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవ స్థాన పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, నూతన పింఛన్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్ర మం నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలోని 38వ డివిజన్, ఎర్రకట్ట నుండి ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.ప్రతిగడపకువెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో, డివిజన్లలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలి పారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, ' మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..' అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, రాష్ట్ర ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షేక్ సైదాని, డివిజ న్ అధ్యక్షులు దాసరి రాజేష్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర- కలువా యి: మండల కేంద్రమైన కలువాయి లో మండల ప్రజా పరిషత్ కార్యా లయం ప్రాంగణం నం దు నూతనంగా మంజూరైన పింఛన్లను మాజీ మంత్రి వెంకట గిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ కలువాయి మండలంలో పెన్షన్ల రూపంలో ఒక నెల మొత్తంలో పెన్షన్ రూపంలో ఒక కోటి 80 లక్షల రూపాయలు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తర్వాత మండలంలో కొత్తగా మంజూరైన వర్కర్ల నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి జడ్పిటిసి బి. అనిల్ కుమార్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎంవి కృష్ణారెడ్డి, సర్పంచ్ పెంచలమ్మ, సొసైటీ అధ్యక్షులు చల్ల సుబ్బరామి రెడ్డి, మండల స్థాయి అధికారులు వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

41 డివిజన్లో పెద్ద ఎత్తున తటస్తుల దీవెన

రాజకీయాల కతీతంగా హాజరైన పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41డివిజన్ మహేశ్వరి నగర్ లో వైసీపీ సీనియర్ నేత మిద్దె మురళీకృష్ణ యాదవ్, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం తటస్థల దీవెన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వ హించారు. డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపార వర్గాలు వివిధ అపార్టుమెంట్ల అసోసియేషన్ల పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి, గిరిధర్ రెడ్డి, తదితరులు తటస్థుల దీవెన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి ప్రతి ఒక్కరి సలహాలను తీసుకుని అభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్న లక్ష్యంతో తటస్థుల దీవెన కార్యక్రమాన్ని నెలరోజులు పాటు నిర్వహిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇరగాలమ్మ గుడి సెంటర్ వద్ద బ్రిడ్జిని మరింత వెడల్పు చేసేందుకు కృషి చేస్తామని, పొట్టేపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యం

- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిలిధర్ రెడ్డి
- ధనలక్ష్మిపురంలో పెద్ద ఎత్తున చేరికలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మూడోసారి భారీ మెజారిటీతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలి పించుకోవటమే తమ లక్ష్యమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొ న్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ధనలక్ష్మీపురంలో కేజీఎఫ్ స్వచ్ఛంద సంస్థ సంస్థకు చెందిన గుంటక వంశీ, సాయి, మురళి మిత్ర బృందం పలువురు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో వైసీపీ అత్యంత బలోపేతంగా ఉందన్నారు. ఈ మధ్య జరిగిన కార్పొరేషన్ ఎన్నికలే అందుకు ప్రత్యక్ష నిదర్శన మన్నారు. బలాన్ని చూసి ఉప్పొంగి పోకుండా ప్రజల్లో నిరంతరం ఉండటమే తమ కర్తవ్యమన్నారు. వైసీపీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి విధేయతకు ఎప్పుడు పట్టం కడతారని అందుకు నిదర్శనం సామాన్య గృహిణిగా ఉన్న తనను మేయర్ పదవికి ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్, సర్పంచ్ కేశవుల గౌడ్, ఆకుపల్లి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, కాకుపల్లి సునీల్, శివసునీల్ రెడ్డి, శేషు గౌడ్, నాగరాజు గూడూరు సర్పంచ్ వెంకటేశ్వ ర్లు, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

నియోజక వర్గ ఇన్‌చార్జి నేదురుమల్లికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-రాపూరు: నూతనం గా వెంకటగిరి నియోజక వర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి రాపూరు వచ్చిన వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి మండల వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రాపూరు మద్దుల మడుగు సర్కిల్ సెంటర్‌లో ఘన స్వాగతం పలికి తెలుగు గంగ అతిథి గృహం వద్ద దుశ్శాలువ తతో, పూల మాలలతో పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగ తం పలికారు. తదనంతరం వైసీపీ మండల నాయకులు, ప్రముఖుల, పరిచయ నిర్వహించారు. వీరితో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, కలపాటి మధుసూ దనరెడ్డి , మాదమాల పిచ్చిరెడ్డి, బత్తిన సంజీవిరెడ్డి, ఎలుగోను మనోహర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు 'గడప గడపకు మన ప్రభుత్వం': ఎంపిడివో

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలో ని అయ్య వారిపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ పరిదిలోని గ్రామాలలో శుక్రవారం ఉదయం 8.30 గంటలకు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉదయం 8.30గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి హాజరవుతారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు వారు పొందిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ, పొందిన పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించి, సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్ట న్నారని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులుతమ ప్రగతి నివేదికలతో తప్పకుండా హాజరుకావాలని అన్నారు ఎవ్వరికి ఎలాంటి సెలవులు, మినహాయింపు లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు. శుక్రవారం వలేటివారిపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణం నందు వైయస్సార్ పెన్షన్ కానుక -నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈ నెల 6వ తేది మధ్యాహ్నం 3 గంటలకు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ, విద్యా సహాయకులు, నూతన పింఛన్ లబ్దిదారులు విధిగా హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

సంక్షేమ పాలనకు మార్గదర్శకుడు జగనన్న

- ఆత్మకూరును అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర - మర్రిపాడు: గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పాలనను అందిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్రిపాడులో నూతనంగా మంజూరైన 282 పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అదే విధంగా ఎన్నికల హామిలో తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఏడాది పింఛను నగదు పెంచి అందచేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలలో కొత్తగా వచ్చిన తనకు సంక్షేమ పథకాల పట్ల పూర్తిగా అవగాహన గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా కలిగిందని వివరించారు. ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి అంది స్తున్న సంక్షేమ పథకాలను వారి ఇంటి గడపకే వెళ్లి తెలియచేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో తన తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, తన సోదరుడు మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. నియోజక వర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వారి కంటే అధికంగానే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యే అవకాశం కలిగిందని వివరించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్న ప్రజలంతా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకుడే వారికి కావాలని ప్రతి ఇంటా ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందించాలనే తపన ఉన్న జగనన్నకు అందరం తోడుగా నిలుద్దామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనకు అందించిన ఈ అవకాశంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడు తున్నామని వివరించారు. ఇప్పటికే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా పనులు ప్రారంభించామని వివరించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆయన స్ఫూర్తితో ఏడీఎఫ్ ద్వారా డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసి సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్ ను అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో ఎమ్మెల్యే మేకపాటి ఆవిష్క రించారు.

కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న 'సేవా సుప్రీమ్' ఔట్సోర్సింగ్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

- కార్మికులకు రావాల్సిన జీతాలను త్వరితగతిన ఇప్పించాలి
- విద్యార్థి జేఏసి ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్‌కి వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ స్కావెంజర్స్ సూపర్వైజర్ లుగా పనిచేస్తున్న కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న సేవా సుప్రీమ్ అనే ఔట్సోర్సింగ్ సంస్థ గుర్తింపును రద్దుచేసి ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలని విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ ఆఫీసులోని సీనయర్ అసిస్టెంట్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర విద్యార్థి జె ఎ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలామోహన్, ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం సేవా సుప్రీమ్ అనే ఔట్సోర్సింగ్ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారని అయితే ప్రభుత్వం పదహైదు వేలు పదమూడు వేలు కార్మికులకు జీతాలుగా చెల్లిస్తుంటే ఆ సంస్థ మాత్రం తొమ్మిది వేలు, ఏడు వేలు మాత్రమే చెల్లిస్తామని మిగతా 6 వేలు రూపాయలు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదని దీనిపై ప్రశ్నిస్తే సరైన సమాధానం లేదని దీనిపై విచారణ జరిపి గత మూడు సంవత్సరాలుగా దోపిడీ గురవుతున్న కార్మికుల జీతాలను పిలిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా

రెండు వేల ఐదు వందల తొంబై ఆరు కార్మికులు ఉన్నారని ఇంతమంది కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న సేవా సుప్రీమ్ అవుట్ సోర్సింగ్ సంస్థను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కార్మికులందరిని సమీకరించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నాయకులు కె.సంజయ్ కుమార్, చరణ్ గౌడ్, సాయి కుమార్, సురేష్ పాల్గొన్నారు.